www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 136 | శుక్రవారం | 14, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

- ఓబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,మార్చి13(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని..

మిగతా 2లో..

## జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

- అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు
- డిప్యూటీ సియంతో టీయూడబ్ల్యూజే
- సానుకూలంగా స్పందించిన భట్టి



**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)

మిగతా 2లో..

## 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా పట్టింపులేదా?

- అన్నదాతల ఆక్రందనలు విన్పించడం లేదా?
- కాల్వల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదు?
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలి?
- దీనిని కూడా కేంద్రంపై నెట్టేసి తప్పించుకోవాలను కుంటున్నారా?
- రైతు భరోసా ఇవ్వరు....రుణమాఫీ పూర్తి చేయరు
- పంట నష్టపరిహారం ఇవ్వరు
- ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే?
- రాజకీయ నాయకుల ఫ్యూచర్ గురించి కాదు.. రైతుల ఫ్యూచర్ ఆలోచించండి
- అసెంబ్లీలో తక్షణమే రైతు సమస్యలపై చర్చించండి
- కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఆదుకునే చర్యలు చేపట్టండి
- యాసంగి పూర్తయ్యేవరకు నీళ్లొదలండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసినప్పటికీ.... ఆయా పంటలకు తగిన సమయంలో నీటిని వదలకపోవడంవల్ల ఇప్పటికే దాదాపు 10 లక్షల ఎకరాల మేరకు పంట ఎండిపోయినట్లు మా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా ఆయకట్టు చివరి పంటలకు నీళ్లందక పంటలు పూర్తిగా ఎండిపోతు న్నాయి. అయినా ప్రభుత్వ యంత్రాంగం రైతులను ఆదుకునేందుకు, పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం.

వాస్తవానికి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండిపోయాయి. ఫలితంగా వానా కాలంలో రికార్డు స్థాయిలో అంటే 160 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి ధాన్యం దిగుబడి వచ్చింది. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని యాసంగిలోనూ 56లక్షల ఎకరాల్లో వరి, మరో 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేశారు. వీటితోపాటు జొన్న, పప్పుదాన్యాలు, నూనెగింజల పంటలు కూడా వేశారు.

మిగతా 2లో..



# దక్షిణాదిపై కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొడతాం

- నియోజకవర్గాల పునర్విభజన కాదు దక్షిణాది ప్రాధాన్యతను కుదించే ప్రయత్నం...
- దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకుంటున్న బీజేపీ
- గౌరవ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజనపై చర్చకు రావాలని ముఖ్యమంత్రికి తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానం
- సీఎంను కలిసి ఆహ్వానించినద డీఎంకే ప్రతినిధి బృందం

**ఢిల్లీ,మార్చి 13, (వార్త వేదిక సూర్య):** నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పికొట్టే కార్యాచరణ చేపడతామని గౌరవ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అది నియోజకవర్గాల పునర్విభజన కాదని దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను కుదించే ప్రయత్నమని సీఎం అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాలు.. చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు చెన్నైలో ఈ నెల 22న జరిగే సమావేశానికి హాజరుకావాలంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆహ్వానించారు. ఈ మేరకు తమిళనాడు సీఎం రాసిన లేఖను ఆ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.ఎన్.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2లో..

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

- విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ,మార్చి 13, (వార్త వేదిక సూర్య):** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు



మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి

మిగతా 2లో..



## రేవంత్ డైరక్షన్.. శ్రీధర్‌బాబు యాక్షన్

- రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు
- మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి 13, (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు.

మిగతా 2లో..



## శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతర

- జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం
- సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిరసన
- రేపు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు
- సభలో బీఆర్ఎస్ ఢిల్లీకి పంపే మూటల విషయాలు చర్చకి వస్తాయన్నే మా గొంతు నొక్కుతున్నారు

**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు విమర్శించారు. అనని మాటల్ని అన్నట్టుగా చెప్పి అబద్దాల ఆధారంగానే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు చర్చకి వస్తాయనే భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సస్పెన్షన్ కు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిరసన తెలిపిన కేటీఆర్, సస్పెన్షన్ కు వ్యతిరేకంగా రేపు అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు జరుపుతామన్నారు.

నిన్న ఉభయ సభల్లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు, అర్థసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని కుట్రపూరితంగానే ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు

మిగతా 2లో..



## టీచర్లను తప్పు పట్టడం లేదు

- ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులు లేక సమస్య
- ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటేనే నామోషిగా గా ఫీల్ అవుతున్నారు
- శాసన మండలిలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** విద్యా వ్యవస్థలో మార్పులు తేవడానికి గతంలో విజ్ఞప్తి చేశా. ఫీల్డ్ లో చూస్తే బాధ కలుగుతుంది.

మిగతా 2లో..

## స్పీకర్ గడ్డం ప్రసాద్ సభాపతిగా మీకు కనిపించడం లేదా?

- జగదీష్ రెడ్డిని ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేయాలి
- జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్నాయి
- అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చ క్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్చ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డిని ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేయాలి. సభ్యుడి వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి పంపండి. నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోండి. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్నాయి. ప్రజాస్వామ్యం, సభ సాంప్రదాయాల పైన మాకు గౌరవం ఉంది. స్పీకర్ గడ్డంప్రసాద్ సభాపతిగా మీకు కనిపించడం లేదా? శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈ సెషన్ మొత్తం పూర్తిగా సస్పెండ్

మిగతా 2లో..

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** జనాభా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం జరపాలనుకుంటున్న డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. భారత ప్రభుత్వ సూచన మేరకు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలుచేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనుకోవడం దారుణమన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో మార్చి 22 న చెన్నైలో నిర్వహించబోతున్న సమావేశానికి బీఆర్ఎస్‌ను ఆహ్వానించేందుకు హైదరాబాద్ వచ్చిన డిఎంకే నేతలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ మరియు నీటి సరఫరా మంత్రి కె.ఎన్. నెహ్రూ, రాజ్యసభ ఎంపీ



ఎన్.ఆర్. ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశ మయ్యారు. అనంతరం రెండు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు

**తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తాం: కేటీఆర్**

డీలిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిన సందర్భం ఇది. తెలంగాణ,తమిళనాడు,కేరళ, కర్నాటక,ఆంధ్రప్రదేశ్ సమష్టిగా పోరాడినట్లయితే తప్ప కుండా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది. 1970-80 దశకంలో ఫ్యామిలీ ప్లానింగ్ బాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ స్థానాలను కొత్తగా వచ్చిన సెన్సెస్ ప్రకారం

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్‌ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహిం చేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిచెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయిస్తామనడం అన్యాయం. ఫలితంగా పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఈ విషయంలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ తరపున హాజరు కావాలని కేసీఆర్ ఆదేశించారు. కేసీఆర్ ఆదేశం ప్రకారం మార్చి 22 న జరిగే సమావేశానికి హాజరై బీఆర్ఎస్ , తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తాం.

### ధన్యవాదాలు: డిఎంకే ఎంపీ ఎన్.ఆర్. ఎలాంగో

డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మొదటి నుంచి ప్రశ్నిస్తున్నారు. అందుకే మార్చి 22న దక్షిణాదిలోని అన్ని పార్టీలతో చెన్నైలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమావేశంలో అన్ని పార్టీలతో చర్చించి ఉమ్మడి కార్య చరణను ప్రకటిస్తాం. ఈ సమావేశానికి హాజరు అవుతామని బీఆర్ఎస్ చెప్పింది. అందుకు ధన్యవాదాలు.

## జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది.

గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డుల కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారని ఆయన గుర్తుచేశారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకూలంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలకూరి రాములు, జర్నలిస్ట్స్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రేవంత్ డైరెక్షన్.. శ్రీధర్‌బాబు యాక్షన్

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా? కాంగ్రెస్ పార్టీ మంత్రులు సభ్యులు మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేస్తే, స్పీకర్ ని వారిని అదుపు చేసి సభా పెద్దగా శాసనసభను క్రమంలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీలో ప్రజల సమస్యపై మాట్లాడే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండా చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్గా ప్రసాద్ ని ప్రతిపాదించినపుడు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పింది. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పార్టీ పేరు పెట్టింది కేసీఆర్.

దేశంలో ఎక్కడా లేనివిధంగా 10 లక్షల దళిత బంధు పథకం ప్రవేశపెట్టింది కేసీఆర్. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. బాబు జగ్జీవన్ రావు కాంగ్రెస్ పార్టీ అవమానిస్తే వారు కొత్త పార్టీ పెట్టుకున్న విషయం కూడా అందరికి తెలుసు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అధీర్ రంజన్ చౌదరి, సోనియా గాంధీ ద్రౌపది ముర్మూ ని అవమానించారు. స్పీకర్ కి శ్రీధర్ బాబు కి బీఆర్ఎస్ పక్షాన శాసనసభ్యులను వెళ్లి వివరణ ఇవ్వడం జరిగింది. జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. అలా మీరు భావిస్తే రికార్డులను చూపించాలని కోరాం.సభ జరగాలి కాబట్టి మా తప్పు ఉన్నట్లయితే, మేము క్షమాపణ చెప్తి వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని కూడా చెప్పాము. ఈరోజు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా సభ సమయాన్ని వృథా చేయకుండా ఉండాలని కోరాం. ఈ రోజే తీసేస్తారని కూడా మీ వివరణ కోరిక ఏమిటి అని అడుగుతారు. సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం. ప్రజా సమస్య పరిష్కారం కోసం తప్పు చేయకపోయినా సభలో క్షమాపణ చెప్తామని కూడా చెప్పాం.

పథకం ప్రకారం ముందే అనుకొని బీఆర్ఎస్ సభ్యుని సస్పెండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. స్పీకర్ పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా ఏక వచనం వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గం. కౌల్ అండ్ శక్దర్ పుస్తకంలో ఎక్కడ కూడా (యు) ని అనే పదాన్ని నిషేధించలేదు. అయినా సరే మేము ఎక్కడ స్పీకర్ ని ఏకవచనంతో సంబోధించలేదు.

రాహుల్ గాంధీ మీరు చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ ఇదేనా? ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే? ప్రశ్నించే వారిని పగబట్టి విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నది.

## దక్షిణాదిపై కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొడతాం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం అందజేసింది.

2026 తర్వాత చేపట్టే జన గణన వరకు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టకూడదని నిబంధనలున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం అంతకుముందు గానే ఈ ప్రక్రియను తెరపైకి తెచ్చిందని తమిళనాడు సీఎం స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై తమ రాష్ట్రంలో ఇప్పటికే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామని లేఖలో వెల్లడించారు.

ఈ విషయంలో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలతో కూడిన ఐక్య కార్యాచరణ కమిటీలో (జేఏపీ) చేరేందుకు అంగీకారం తెలపాలని స్టాలిన్ లేఖలో కోరారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు జేఏసీలోకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక ప్రతినిధిని నియమించాలని లేఖలో సూచించారు. ముఖ్యమంత్రిని కలిసిన డీఎంకే ప్రతినిధి బృందంలో ప్రత్యేక ప్రతినిధి ఏకేఎస్ విజయన్, డీఎంకే పార్లమెంటరీ పార్టీ నేత కనిమొళి, డీఎంకే ఎంపీలు ఏ.రాజా, ఎన్.ఆర్. ఇళంగో, కళానిధి వీరస్వామి, అరుణ్ నెహ్రూ ఉన్నారు. డీఎంకే ప్రతినిధుల బృందం కలిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నాన్ని ఏరకంగానూ తాము సహించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మేం (దక్షిణాది రాష్ట్రాలు) దేశానికి ఎంతో సేవ చేశామని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి బీజేపీకి పెద్దగా ప్రాతినిధ్యం లేదని... దక్షిణాది రాష్ట్రాల్లో ఓటమితో ఈ రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోందని సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ సూత్రప్రాయంగా ఇప్పటికే నిర్ణయించిందని సీఎం వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకొని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ రాష్ట్రంలోనూ చర్చలు జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు అన్ని పార్టీల నేతలను అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానా రెడ్డిలకు సూచించినట్లు సీఎం తెలిపారు.

తాము నిర్వహించే సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామని, ఆయన సమావేశంలో పాల్గొని అక్కడ వెల్లడైన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. మా హక్కుల రక్షణకు తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పాటుపడాల్సి ఉన్నందున ఆయనను పిలుస్తామని, ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు అంతా పాటుపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

22న చెన్నైలో నిర్వహించే సమావేశంలో నియోజకవర్గాల పునర్విభజనతో కలిగే నష్టాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణను రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్ని పార్టీలు, పౌర సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు తమిళనాడు గౌరవ ముఖ్యమంత్రి స్టాలిన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని సీఎం అన్నారు.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయనను ప్రోత్సహిస్తామని సీఎం తెలిపారు.

## శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతర

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్. అటు మంత్రులు ఇటు కాంగ్రెస్ శాసనసభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ ప్రసంగానికి అంతరాయం కలిగించినా కూడా జగదీశ్వర్ రెడ్డి ఏమాత్రం సంయమనం కోల్పోలేదన్నారు. ఎండిపోతున్న పంటలు, అధోగతిపాలైన వ్యవసాయం, రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ ,పడని రైతుబంధు, అమలుగాని ఆరు గ్యారెంటీలు, 420 హామీల వాగ్దాన భంగం మీద ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే తట్టుకోలేని ప్రభుత్వం నీతి బాహ్యంగా , నిస్సిగ్గుగా జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేసిందన్నారు.

ఆయన ఎక్కడా అన్ పార్లమెంటరీ పదాలు వాడలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒక తండ్రిగా ప్రతిపక్ష నాయకుల హక్కులు కాపాడాలని ఆక్రోశం వ్యక్తం చేశారే కాని ఎక్కడా స్పీకర్ ని అగౌరవపరచలేదన్నారు. వాస్తవం ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తనకు అలవాటైన నియంతృత్వ పోకడలతో ఐదు గంటలు సభను వాయిదా వేసి ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు ఈ చర్య తీసుకున్నారని కేటీఆర్ మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయమన్న కేసీఆర్ ఆదేశాలతో స్పీకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని కలిసి మూడ్ ఆఫ్ ది హౌజ్ తెలుసుకోవాలని తాము చేసిన సూచనను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. జగదీశ్వర్ రెడ్డిని కనీసం వివరణ కూడా అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండానే సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దురంహకారానికి నిదర్శమన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటల విషయాలు చర్చకి వస్తాయన్న భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీకి మూటలు పంపడం మీద తప్ప పేదలకు మంచి చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ లేదన్న సంగతి ప్రజలకు కూడా అర్థమైందన్నారు. భవిష్యత్తులో తప్పకుండా కాంగ్రెస్ కు ప్రజాకోర్టులో శిక్ష పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు.

ఒక గొంతు నొక్కినంత మాత్రాన ఏదో సాధించామని భ్రమ పడతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార నియంత్రత పోకడలకు వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కేటీఆర్ పిలుపునిచ్చారు.

## 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా పట్టింపులేదా?

(మొదటి పేజీ తరువాయి)

యాసంగి పంటలు వేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. యాసంగిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే అంశానికి సంబంధించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయ శాఖ అమలు చేయలేదు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు రాబోతున్న తరుణంలో పొలాలకు నీరందక పోవడంవల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్ల కింద పంటలన్నీ ఎండి నేలరాలుతున్నాయి.ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. ఎందుకంటే శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, ఎల్లంపల్లి, ఎల్ఎండీ, సింగూరు సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకుపైగా నీటి నిల్వ ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ఇందులో 150 టీఎంసీల మేరకు డెడ్ స్టోరేజీ పోగా, మరో 190 టీఎంసీలకుపైగా నీరు అందుబాటులో ఉంది. తాగునీటి అవసరాలకు మినహాయించి మిగిలిన నీటిని సకాలంలో విడుదల చేసి చెరువులు నింపినట్లయితే పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తేది కాదు

కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం, వ్యవసాయ శాఖ ప్రణాళిక లేమి కారణంగా నీళ్లున్నా వాడుకోలేకపోవడంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఎకరాకు రూ.30 వేలకుపైగా పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న రైతులకు మరో నెలరోజుల్లో పంట చేతికి అందే సమయంలో పైర్లు ఎండిపోవడమంటే నోటి కాడ ముద్దను నేల పాలు చేయడమే. ఎండిపోతున్న పంటలను రక్షించడానికి రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రను వీడక పోవడం క్షమించరాని చర్య. పంటలు ఎండిపోయి పశువులకు మేపు కుంటున్నా, ఎండిన పంటను తగలబెడుతున్నా వ్యవసాయశాఖ మేల్కోకపోవడం, రైతుల పెట్టుబడి నష్టాన్ని గుర్తించకపోవడం బాధాకరం. పాలకుల నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలి?

ఇప్పటికే రైతు భరోసాసాయం అందక రైతులు ఇబ్బంది పడుతు న్నారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాక 20 లక్షలకుపైగా రైతులు అప్పులు చెల్లించకలేక అల్లాడుతున్నారు. గతంలో పంట నష్టపోతే పరిహారం అందక అరిగోస పడుతున్నారు. రైతు రాజ్యమని బీరాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి ఏం సమాధానం చెబుతుంది? కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా?

కనీసం రైతులు పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయక పోవడం దుర్మార్గం. రాష్ట్రానికి, దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత అష్టకష్టాలు పడుతూ ఆత్మహత్యలు చేసుకుం టుంటే... వారి సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనడంతోపాటు వారికి అండగా ఉన్నామనే భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఈ అంశాన్ని కూడా కేంద్రంపైకి నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా?

ప్రభుత్వ అధినేతగా రాజకీయ నాయకుల స్టేచర్ గురించి మాట్లాడి మీడియాలో వార్తలకెక్కడం కాదు ప్రభుత్వ అధినేతగా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించి వారికి అండగా నిలవాలి. తక్షణమే రాష్ట్ర రైతాంగం పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలి. అసెంబ్లీ సాక్షిగా రైతులను ఆదుకునేందుకు ప్రకటన చేయాలి. మరింత నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టులనుండి నీటిని విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## వికసిత్ భారత్ పోస్టర్‌ను విడుదల చేసిన రిజిస్ట్రార్

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల




రవి, నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ , మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. మద్దిలేటితో కలిసి గురువారం వికాసి భారత్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్వాల రవి మాట్లాడుతూ నల్గొండ,యాదాద్రి మరియు నాగర్ కర్నూల్ జిల్లాల పరిధిలో ఉన్న యువకులు ఈ మై భారత్ పోర్టల్‌లో మార్చి 16, 2025 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ అనే అంశంపై ఒక్క నిమిషం వీడియో తీసి పంపాలని కోరారు.

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఈనెల 19 నుంచి 20 వరకు జరిగేనోడల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ తో ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి 10మంది విద్యార్థులను పంపుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు హరికిషన్, వీరాస్వామి , శేఖర్,స్వప్న నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకట్ రెడ్డి,శివరాని,సావిత్రి,మల్లేశం,కోటయ్య, పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ సభాపతిగా మీకు కనిపించడం లేదా?

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ సభ్యుడి వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేసి వారి నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకోవా ల్సిందిగా స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. శాసనసభలో స్పీకర్ గడ్డంప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చులకనగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. "మా అందరి తరపున మీరు పెద్ద మనిషిగా మాత్రమే కూర్చున్నారే తప్ప ఈ సభ నీ సొంతం కూడా కాదు" అని గౌరవ స్పీకర్ ను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చులకనగా మాట్లాడటం బట్టి చూస్తే వారు మిమ్మల్ని సభాపతిగా చూడటం లేదన్నారు. మీ స్థానంలో ఎవరు కూర్చున్నా సభాపతినే. గడ్డం ప్రసాద్ ను సభాపతిగా చూడకుండా ఇంకో రకంగా చూడటం బాధాకరమన్నారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించి కెసిఆర్ ఇదే ఉద్బోధ చేశారా అని ప్రశ్నించారు. మీ సంస్కారం చూస్తుంటే బాధగా ఉంది. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినట్టుగా చేసిన వ్యాఖ్యలను సభలో సభ్యులందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు.

అసెంబ్లీ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని, అలాంటి అసెంబ్లీలో సభను నియంత్రిస్తూ, ఆర్డర్లో పెడుతూ, సజావుగా నడిపించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి భారత రాజ్యాంగం స్పీకర్ కు విశేష అధికారాలు ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గురించి ఒక సభ్యుడు శాసనసభ వెలుపల అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయమై ఆనాడు ఎథిక్స్ కమిటీకి పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్ ల సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. సభ సాంప్రదాయాలు కాపాడటానికి కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. మూడ్ ఆఫ్ ది హౌస్ ప్రకారం ప్రకారం శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కొంత మంది సభ్యులు కోరినట్లు చెప్పారు. కానీ మాకు ప్రజాస్వామ్యం, సభ సాంప్రదాయాల పైన గౌరవం ఉంది కాబట్టి ఈ సెషన్ మొత్తం పూర్తిగా సస్పెండ్ చేయాలని, అదే విధంగా సభ్యుడి వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి పంపి, విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సభలో స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడం, హేళనగా మాట్లాడడం సభకు శోభను తీసుకురాదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. సభ సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. సభాపతిని గౌరవించాల్సిన అవసరం ప్రతి సభ్యుడుపై ఉందని నొక్కి చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదా తీర్మానంపై చాలా ఉన్నతంగా, గొప్పగా ధన్యవాదాలు చెప్పాల్సిన ప్రతిపక్ష సభ్యులు అవహేళనగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా ఉందని అన్నారు.

## టీచర్లను తప్పు పట్టడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

స్కూల్‌కి 10 ఎకరాల స్థలం ఉంది. తరగతి గదులు ఉండి మంచి జీతాలు ఇచ్చి , ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉండి , ఉపాధ్యాయులు చదువు చెప్పగలిగే సామర్థ్యం ఉండి విద్యార్థులు లేక వాటి వాతావరణం మార్చడానికి పెద్దల సభ నుండి ఒక మార్పు తీసుకురావాలి.

ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులు లేక సమస్య. మా దగ్గర చిగురు మామిడి మండలం నవాబ్ పేట అనే గ్రామంలో 50 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. టీచర్లను తప్పు పట్టడం లేదు. ఆ గ్రామానికి 10 స్కూల్ బస్సులు వస్తున్నాయి. మొన్న బస్వాపూర్ గ్రామంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభానికి వెళ్లాం అక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటేనే నామోషిగాగా ఫీల్ అవుతున్నారు గతంలో కరీంనగర్‌లో 4 హై స్కూల్స్ ఉండే. ఇప్పుడు స్కూల్స్ పెరిగాయి. ఉపాధ్యాయులు పెరిగారు. కానీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. నిన్న రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి చెప్పున్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ,ఉపాధ్యాయుల సంఖ్య.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత ఆరా తీయండి అని. ఉపాధ్యాయ నియామకాలు పెరిగిన,జీతాలు పెరిగిన విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. విద్యా వ్యవస్థ పట్ల మంచి సిస్టం రావాలి.ఎడ్యుకేషన్ సిస్టం అక్షరాస్యత ఇతర రాష్ట్రాల్లో కేరళ బాగుంది అక్కడి మనుషుల్లో మార్పు వచ్చింది.

### ఎడ్యుకేషన్ సిస్టం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుంది.

ప్రైమరీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు బేస్. విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ కొన్ని సూచనలు చేశారు. మండలానికి ఒక స్కూల్ బస్ సిస్టం ప్లాన్ చేస్తున్నారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న వ్యవస్థ మారాలి. రాబోయే కాలంలో విద్య వ్యవస్థకు సంబంధించి అందరి ఆమోదయోగ్యమైన ఎడ్యుకేషన్ సిస్టం తీసుకురావాలి. బీజేపీ బిఆర్ఎస్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఎడ్యుకేషన్ సిస్టం మీద ఒక రోల్‌మోడల్ తీసుకోవాలి. చిన్న పిల్లల చదువుకు రాజకీయాలకు సంబంధం లేదు.

## తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

(మొదటి పేజీ తరువాయి)

ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్ లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు.

పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## సిసిరోడ్ నిర్మాణ పనులను పూర్తిచేయాలి

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**ఎల్ బి నగర్,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ అభివృద్ధి ప్రదాత జననేత కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం డివిజన్ లోని గాయత్రీ నగర్ నూతన సిసి రోడ్ పనులను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులకు విశాలంగా ఉండే విధంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులకు వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ విజయ్ కుమార్, చారి ,%ణజు% దామోదర్ , AE హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ నాయకులు కార్యకర్తలు అధికారులు సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 25 వసంతాల దాంపత్య జీవితం పూర్తి చేసుకున్న తూర్పు శివకుమార్ రెడ్డి లావణ్య రెడ్డి దంపతులు

**దంపతులకు కుటుంబ సభ్యులు, శ్రేయోభాలాషుల శుభాకాంక్షలు**

**మొయినాబాద్,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ మున్సిపల్ లో వ్యవసాయ క్షేత్రంలో బుధవారం చిలుకూరు మున్సిపాలిటీకి చెందిన తూర్పు లావణ్య శివకుమార్ రెడ్డి 25 వసంతాలు వివాహ దాంపాత్యాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు మండల నాయకులు పెద్దలు మరియు శ్రేయోభిలాషులు విచ్చేసి కేక్ కట్ చేసి వారికి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఒకరికొక్కరు మిఠాయిలు తినిపించు కున్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథిలు శాలువా బొక్కేలతో సన్మానించారు, అనంతరం దంపతులను ఆశీర్వదించారు. వారి కుమారులు తూర్పు గౌతంరెడ్డి, వివేక్ రెడ్డి ప్రత్యేకంగా వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్, బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, మొయినాబాద్ మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పుల్లగుల్ల మల్లేష్ యాదవ్, విశ్వకర్మ సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సంజిత్ రెడ్డి, మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన

**తుర్కపల్లి, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దర్మారం గ్రామం గురువారం జాతీయ పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన మరియు పంపిణీ కార్యక్రమం జాతీయ మాంసా పరిశోధన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 130



మందికి ఒక మనిషికి 20 కోళ్లు 20 కేజీల దాన నీటితోట్లు దాన తొట్లు ఉచితంగా సర్ఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బార్బ్యాడ్, శాస్త్రవేత్త బసవ రెడ్డి పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాస్, డాక్టర్లు రామచంద్ర రెడ్డి చంద్రారెడ్డి సునీత, సిబ్బందిలు శంషుద్దీన్ రాఘవేందర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఊకొండి యాదగిరిని పరమార్శించిన కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఊకొండి యాదగిరి తండ్రి ఊకొండి గురువయ్య చనిపోయారన్న విషయం తెలుసుకొని



వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో పడకంటి రాజు గౌడ్,మోగుతాల దుర్గయ్య,బాదేపల్లి నిరంజన్, లక్ష్మణ్,సాకలి వెంకటేష్, జైపాల్ నాయక్,మోతిరాం తదితరులు పాల్గొన్నారు.

**హెూలీ పండుగ దక్షిణ భారతదేశంలో చేసే కామ దహనం, హిందూ మాసం ఫాల్గుణంలో పద్నాలుగో రోజున జరుగుతుంది. దీనిని హెూలీక దహనం అని కూడా అంటారు. కామ దహనం శివుడు తన మూడవ కన్నుతో కామదేవుడిని బూడిద చేసిన పురాణంతో కామ దహనం ముడిపడి ఉంది. హెూలీ పండుగను కాముని దహనం, ఫాల్గుణ పౌర్ణమి, కాముని పున్నమి అని రకరకాల పేర్లతో పిలుస్తారు. హెూలీ పండుగ సందర్భంగా రంగుల పొడి, నీటితో ఆటలు, నాటకాలు, పాటలు, శుభాకాంక్షలు, పండుగ విందులు జరుపుకుంటారు.**




## విజయానికి సంకేతం హెూళీ

**మార్చి, 14 హెూళీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలతో....**

# రంగుల పండుగకి ప్రసిద్ధి హెూళీ

హెూలీ అనేది ఒక సంస్కృత పదం. రంగుల పండుగ, హిందువులకి వసంత కాలంలో వచ్చే ఈ పండుగను భారతదేశంలోనే కాకుండా, నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు. భారతదేశంలోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లలో దీన్ని దోల్‌యాత్రా (దోల్ జాత్రా ) లేదా బసంత-ఉత్సబ్ ("వసంతోత్సవ పండుగ") అని అంటారు. హెూలీ పండుగను బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మథుర, బృందావనం, నందగావ్, బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారు. హెూలీ పండుగ సందర్భంగా ఈ ప్రదేశాలు 16 రోజులు పాటు పర్యాటక కేంద్రాలుగా సందర్శకులతో చాలా రద్దీగా ఉంటాయి. దుల్‌హేతి, ధులండి, ధులెండి అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హెూలీ ఉత్సవ రోజున, ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్ళను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు. ముందు రోజున హిరణ్యకశ్యపుని చెల్లెలైన హెూలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హెూలిక దహన్ (హెూలికను కాల్చడం) లేదా చోటీ హెూలీ (చిన్న





హెూలీ) అని అంటారు. హిరణ్యకశిపుని చెల్లెలైన హెూలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హెూలిక ఈ మంటలలో దహనమయ్యింది కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. తెలుగు రాష్ట్రాలలో హెూలిక దహన్‌ను కాముడు దహనం అంటారు.



ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి ఫాల్గుణమాసము (ఫిబ్రవరి/మార్చి) (ఫాల్గుణ పూర్ణిమ), పౌర్ణమి రోజున జరుపుకుంటారు.

### ప్రాముఖ్యత

వైష్ణవములో, రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగలు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందుతాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం, భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించ దీనికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడు. ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హెూలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హెూలిక శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హెూలిక మంటల్లో కాలిపోవటం వల్ల మనం హెూలీని జరుపుకుంటున్నాం

హెూలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడు గురించి తెలుపుతుంది. పార్వతి శివుణ్ణి పెళ్లి చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగ పరచడానికి అతనిపై పూల బాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేసాడు. తరువాత శివుడు, తన త్రినేత్రాన్ని తెరిచి, కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామదేవుని యొక్క భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుడిని మరలా బ్రతికిస్తాడు కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేక పూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హెూలీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకొంటారు.

సంప్రదాయమైన రంగులను తయారు చేయడానికి మోదుగు పువ్వులను ఉపయోగిస్తారు. వసంత కాలంలో వాతావరణ మార్పులు జరగటం వల్ల వైరల్ జ్వరాలు, జలుబు వస్తాయని ప్రజలు నమ్ముతారు.అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధాలుగా పని చేస్తాయని నమ్ముతారు. సంప్రదాయంగా రంగులను నిమ్మ, కుంకుమ, పసుపు, బిల్వ లను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషద వనమూలికలను తయారు చేస్తారు.

### ప్రాంతీయ ఆచారాలు , ఉత్సవాలు

దోల్-పూర్ణిమ (రంగ్ పంచమి) రంగుల యొక్క పండుగను విందులతో ఉల్లాసంగా జరుపుకొంటారు. ఆ రోజు, ప్రజలు తెల్లని దుస్తులను ధరించి బయటికి వస్తారు, ఏ ప్రదేశములో అయితే ఆడాలనుకుంటున్నారో ఆ ప్రదేశంలోకి అందరూ వచ్చి ఉల్లాసంగా గడుపుతారు. తెలుగు రాష్ట్రాలలో మరియు హైదరాబాదు, ఇతర జిల్లాలో ఇది ప్రముఖంగా జరుపుకుంటారు.



**- బత్తుల గణేష్, జర్నలిస్ట్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**

## దాహార్తి తీర్చే చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**తొర్రూర్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** తొర్రూర్ డివిజన్ కేంద్రం లో బస్టాండ్ వద్ద సబ్ కంట్రోల్ ముందు శ్రీ వాసవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను స్థానిక ఎస్సై ఉపేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసారు. అనంతరం వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేసి మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు ఆలయం తరుపున, చలివేంద్రం ఏర్పాటు చేయడం మజ్జిగ వితరణ కూడా చేయడం అభినందనీయం అన్నారు. వృద్దులు పిల్లలు వేసవి తాపనికి గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వుప్పల నాగేశ్వర్ రావు కోశాధికారి దారం కుమారస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్



అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, ఆర్య వైష్యాలు వ్యాపారులు బోనగిరి శంకర్, దామెర



సరేష్, విశ్వ ప్రసాద్,చీదర వీరన్న, మాశెట్టి రమేష్,నాళ్ల కృష్ణ మూర్తి, చలువాది శ్రీనివాస రావు వంశీ కృష్ణ, కందగట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో కుమ్మర కవయిత్రి మొల్లమాంబ జయంతి

**తుర్కపల్లి,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** కుమ్మరి శాలివాహన ఆడపడుచు తెలుగు రామాయణం రచయిత తొలి తెలుగు మహిళా కవిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు.

తొలి తెలుగు కవయిత్రి,రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహెూన్నతమైన వ్యక్తి అని,బడుగు బలహీన వర్గాల నుండి ఉద్యమించిన తొలి తెలుగు కవయిత్రి 25వేల శ్లోకాలతో, 7 ఖండాలతో ఉన్న రామాయణాన్ని 871 శ్లోకాలతో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళంగా తెలుగు భాషలో




కేవలం 5 రోజుల్లోనే తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించిన తెలుగు తొలి కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారి కంగా నిర్వహించాలని,కుమ్మరుల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు.

మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య. ఆలేరు నియోజక వర్గ కన్వీనర్లు జీవిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పుల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, మండల ఉపాధ్యక్షులు రేణికుంట భాస్కర్, బేతాల భిక్షపతి,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,పేరాల రాజు,అల్లదుర్గం సత్యనారాయణ,అన్నారం రామస్వామి,సీపీఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య,నాయకులు భూమయ్య,పెద్దులు,వల్లపు భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలి

- గ్రామీణ ప్రాంతాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష సమావేశం





**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** వృత్తి నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని, గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు ప్రక్రియ జరుగుతుందని రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ అన్నారు. దీనిపై గురువారం నాడు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐటిఐ, ఏటీసీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. ఈ కాన్ఫరెన్స్ మీటింగ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ హరి కృష్ణా, సిపిఓ శామ్యూల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాల్వ పనులను వెంటనే ప్రారంభించాలి : సిపిఎం



**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** మూడు దశాబ్దాల కాలంగా పాలకుల నిర్లక్ష్యంతో, మోత్కూరు మండలంలోని అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ఆ"యా"సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు.

గురువారం నాడు ఆయన మోత్కూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూర్ (ఎం) మోత్కూరు అడ్డగూడూరు మండలాలకు సాగు, త్రాగు నీరందించే బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసి, సాగు నీరు అందిస్తారని, ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారని, మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగానే ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించినట్లు 267 కోట్లు రూ.. ప్రకటన చేసి, ఆరు నెలలు గడిచిన నేటికి పనులు ప్రారంభించలేదని,తక్షణమే పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరులో మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెవిన్యూ డివిజన్,ఆర్టీసీ బస్ డిపో లాంటి అనేక ప్రజా సమస్యలు ప్రజా ప్రతినిధులు హామీలే తప్ప అమలుకు నోచుకోలేదన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కాలయాపన చేస్తే ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానం అవలంభిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల కోసం పనిచేసిన నాయకులు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉంటారనే విషయాన్ని పాలకులు గుర్తించు కోవాలన్నారు.

బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీలు విమర్శలు, ప్రతి విమర్శలు మాని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి, సమస్యల పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ తో పాటు అఖిలపక్షంగా కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో మండల సీపీఎం కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పసునూరి చంద్రారెడ్డి, పానుగుల రమేష్, పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం పట్ల

# బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం



**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తున్న సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మోత్కూరులో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకుబ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యల గొంతెత్తుతున్న జై జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. అధికారం కోసం ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డదారులు తొక్కి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను వంచిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు దాటిన ఇచ్చిన నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై త్వరలోనే పోరుబాట సాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజా సమస్య లపై మాట్లాడుతున్న జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, అడ్డగూడూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి చౌగోని సత్యం గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ తీపి రెడ్డి మేఘా రెడ్డి, మాజీ ఎంపీటీసీ పానుగళ్ళ విష్ణుమూర్తి, నాయకులు బత్తిని తిరుమలేష్, కూరెల్ల పరమేష్ కొండ సోంమల్లు గజ్జి మల్లేశ్, బందెల శ్రీనివాస్ బొడ్డుపల్లి సతీష్, బయ్యని పిచ్చయ్య అన్నదాస్ విద్యాసాగర్, కల్వల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి



**- గుండాల మండల ఎస్ఐ సైదులు**



**గుండాల, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** హెూళీ పండుగ సందర్భంగా గుండాల మండల ఎస్ ఐ సైదులు ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగిం చడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లొద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## గ్రామకంఠ భూమిని కాపాడాలని కొండగడప గ్రామస్థులు

# మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్‌లకు వినతి

**ఆ స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో ఎకరం గ్రామకంఠ భూమిని అదే గ్రామానికి చెందిన కొప్పుల



అశోక్ రెడ్డి ఆక్రమించి దున్నకాలు చేపట్టారని ఆ గ్రామస్థులు మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామకంట భూమి లో ఏలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కేస్తున్నారని ఆరోపించారు.

ఈ గ్రామకంఠ భూమిని కాపాడాలని కోరారు. అనంతరం గ్రామస్థులు ఇచ్చిన పిర్యాదు మేరకు మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది అట్టి స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను పూర్వపర వివరాలు తెలుసుకున్నారు. ఈ భూమిలో ఏలాంటి నిర్మాణాలు సదరు వ్యక్తికి సూచించారు.

ఈ నివేదికను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకపోతామని చెప్పారని గ్రామస్థులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లెంకల వేణు, గ్రామస్థులు కస్తూరి వీరస్వామి, దండబోయిన వెంకన్న, బోడ సోమనర్సయ్య, సి. హెచ్చర్సింహ్మా చారి, బి. మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా ధ్వజారోహణం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రబోధకి అగ్ని ప్రతిష్ట హెూమం, ధ్వజారోహణం, బలిహరణం, గరుడ ముద్దా దేవత ఆహ్వానం, బేరిపూజ హెూమం, పూజాలు పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు వజ్రమ్మ, కస్తూరి సుదర్శన్ ధనమ్మ, రాపోలు విను కావ్య దంపతులచే పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్, ఏశాల మురళి, కూరపాటి బాబు,నాగయ్య, సుభాష్, బాలాజీ, ముత్యాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

**- కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** హెూళీ పండుగను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**వలిగొండ,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల సిసి రోడ్లకు నిధులు మంజూరు కాగా గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు కు నిధులు మంజూరు కావడంతో గ్రామంలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తేపు అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి యాదగిరి, చేకూరి ఎల్లయ్య, బూడిద భిక్షమయ్య, పిట్టల గణేష్, గంజి అశోక్, దుడ్డు రమేష్, చెవ్వ చిన్న వెంకటేశం, గంగదారి చంద్రయ్య, బూడిద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ వారి సౌజన్యంతో గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు

**వలిగొండ, మార్చి 13 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని సంగెం నుండి గోకారంలోని రామసముద్రం చెరువులోకి వచ్చే కాలువలో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో 5 లక్షల వ్యయంతో గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు, కాలువలో పూఢికతీత పనులను




గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసరి రాం రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, సత్యనారాయణ, తుర్కపెల్లి సురేందర్, సురేష్, నర్సింహా, దివీస్ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సామేల్

**మోత్కూరు,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామేల్ విలేకరులతో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దకాలంగా పార్టీ కోసం శ్రమించిన అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగాగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 13-03-2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 30,58,258/-**

**శ్రీ స్వామి వారికి 620 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 31,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 80,450/- |
| కైంకర్యములు | - | 2,001/- |
| సుప్రభాతం. | - | 3,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,05,900/- |
| వ్రతాలు | - | 50,400/- |
| వాహన పూజలు | - | 4,800/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 6,300/- |
| పాతగుట్ట | - | 11,240/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,70,500/- |
| యాదఋషి నిలయం | - | 32,354/- |
| సువర్ణ పుష్పార్చన | - | 46,800/- |
| శివాలయం | - | 3,400/- |
| శాశ్వత పూజలు. | - | 42,500/- |
| పుష్కరణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 613,290/- |
| లాకర్స్ | - | 260/- |
| అన్నదానం | - | 2,500/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 17,00,663/- |








# మాజీ సీఎం కేసిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే విరమించుకోవాలి

### అడ్డగూడూరులో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**అడ్డగూడూర్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** అడ్డగూడూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి,మాజీ యంపిటిసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం దేవగిరి, జనార్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ...మాజీ సీఎం కేసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రస్తుత సీఎం వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవిలిబిఆర్ఎస్ మండల నాయకులు సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి,పరమేష్ గూడెపు,తాళ్ళపెల్లి క్రిష్ణ,బాలెంల అయోధ్య,గూడెపు పరమేష్,బాలెంల రాజు,బండి యాదగిరి,ఎలిజాల దయాకర్,బాలెంల మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# అనుచిత పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేయాలి

**భూదాన్‌పోచంపల్లి, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , జాతీయ రాష్ట్ర నాయకులపై వాట్సాప్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై, గ్రూప్ అడ్మిన్‌పైచట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయాలని గురువారం స్థానిక ఎస్సై కు ఫిర్యాదు చేశారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీత సుధాకర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



గ్యార సందీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి జయ సూర్య,జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చందు,జినూకల కుమార్, ఎన్ఎస్ యు టౌన్ అధ్యక్షుడు కుక్క అరుణ్ , మండల ప్రధాన కార్యదర్శి పెంట నవీన్ గంగాదేవి మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**ఆత్మకూరు (యం)మార్చి 13 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని కోరటికల్,పల్లెపహడ్, మోరిపిరాల,ఖప్రాయిపల్లి గ్రామలలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకి పరీక్ష ప్యాడ్స్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్,కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల



సత్తయ్య గౌడ్ పల్లెపహడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సుంకరి పరుశరాములు బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,కోరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, ఆత్మకూరు పట్టణ బీఆర్ఎస్వీ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,కొత్తపల్లి పెంటయ్య,నునెముంతల విజయ్,అకిరెడ్డి శ్రవన్, కొత్తపల్లి నర్సయ్య, మండల బీఆరెస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, పాఠశాలల హెడ్ మాస్టర్లు ఉపాధ్యాయులు, యాట ప్రవీణ్ ఎస్కే యాకుబ్ దండు శశి కుమార్ సందీప్ వస్తుపుల హరికిషన్ కొమ్ము అజయ్ ఎడ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిధాన్‌పల్లిలో నివాళులర్పించిన గంగుల రాజిరెడ్డి

**రామన్నపేట,మార్చి 13 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని నిధాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొండ మల్లేష్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించారు. వీరి వెంట సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, నిదానపల్లి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి,గోదాసు పృథ్వీరాజ్, కొండ బుచ్చిబాబు, జెల్లా వెంకటేష్, రామిని రమేష్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్ తదితరులు అన్నారు.



# ఆలేరు మండలంను కరువు మండలంగా ప్రకటించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

**యాదాద్రి భువనగిరి వార్తా వేదిక సూర్య.**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు మండలం శర్బ నపురం గ్రామంలో ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మండలంలోని శ్రీనివాసపురం, పటేల్ గూడెం , తూర్పుగూడెం, శర్బానాపురం ఇలా అనేక గ్రామాలలో పంట పొలాలు ఎండిపోయాయని కావున ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లి
రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం వలన రైతులు నేడు నష్ట పోయారని తెలియజేశారు. ఆలేరు మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు.అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలో పర్యటించి పంట



నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000 రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య,శర్బనపురం శాఖా కార్యదర్శి కారె రాజు, నాయకులు సూదగాని మల్లేష్, అంగడి యాదగిరి, గడ్డమీది యాదగిరి, బుగ్గ ఎర్రయ్య, రైతులు సిద్దులు, రామ నరసయ్య, యాదగిరి, యాదమల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు


### హెూళీ వేడుకలు ఇతరులకు హాని కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

### మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించరాదు ఆకతాయిల పైన షి టీమ్ బృందాల నిఘా ఏర్పాటు .

### మద్యం తాగి వాహనాలు నడపరాదు : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
హెూళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు హాని కలిగించకుండా జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ కోరారు.

గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి హెూళీ పండుగ శుభాకాంక్షల తెలియజేస్తూ పండుగ ఉత్సవాలు జరుపుకునే యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తాం అన్నారు.మహిళ పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరైనా ఆకతాయిల మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.వారి



పట్ల షి టీమ్ బృందాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి శరత్ చంద్ర పవర్ విజ్ఞప్తి చేసినారు.

# సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య):**
సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోలార్ యూనిట్లను జాగ్రత్తగా పర్యవేక్షణ చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు.

గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాములలో ఏర్పాటుచేసిన కట్టంగూరు స్వచ్ఛశక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లను అయిటిపాముల స్వయం సహాయక మహిళా సంఘాలు గ్రామంలో నెలకొల్పడం జరిగింది. ఇందుకు సంబంధించి సుమారు 50 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది. దీని ద్వారా అయిటి పాముల గ్రామంలో సుమారు 50 గృహాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోగా,

వారు ఉత్పత్తి చేస్తున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వస్తున్న ఆదాయం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ల లోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి తదితరాంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట కట్టంగూరు రైతు ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, స్వచ్ఛ శక్తి కేంద్రం ప్రతినిధి సుధాకర్, జిల్లా పరిశ్రమల



మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఉన్నారు.

కాగా విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై పండ్లు, పూలు మొక్కల తక్కువ ధరలో రైతులకు, ప్రజలకు సరఫరా చేసేందుకు గాను నర్సరీ పెంచేందుకు స్థలాన్ని ఏర్పాటు ఇవ్వాలని నరసింహా రెడ్డి కోరగా అవసరమైన స్థలాన్ని చూడాలని ఆమె తహసిల్దార్ ను ఆదేశించారు.

# పట్టణ సమస్యలు పరిష్కరించాలి

### - కమిషనర్‌కు సిపిఎం వినతి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 13 (వార్త వేదిక సూర్య):**
నలగొండ పట్టణంలో వివిధ వార్డులలో లింక్ రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, డ్రైనేజీ నిర్మాణాలు, మంచినీరు, విద్యుత్తు తదితర సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం కోరారు.



గురువారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మార్చి 1 నుండి 10 వరకు సిపిఎం నాయకులు పలు బృందా లుగా పట్టణ ప్రజల సమస్యలను పరిశీలించడం జరిగింది. అట్టి సమస్యలను క్రోడీకరించి సుమారు 60 రకాల సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పట్టణంలో ప్రధానంగా పానగల్లు పెద్ద బండ తదితర శివారు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ పట్టణం ఏడు గ్రామపంచాయతీలు విలీనం అయిన తర్వాత విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల కు లింకు రోడ్లు లేక వార్డు కార్యాలయాలకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యు జి డి నిర్మాణాలు జరిగిన చోట వెంటనే మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పెద్ద గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి ఉన్నది.కతాల గూడెం, చర్లపల్లి, పెద్దబండ, పానగల్, తదితర ప్రాంతాల్లో ఉన్న స్మశాన వాటికలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆక్రమణకు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. పట్టణంలో నేటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి మంచినీటి నల్ల సౌకర్యం కూడా లేని దుస్థితి ఉన్నదని అన్నారు డ్రైనేజీ నిర్మాణాలు సరిగా లేక పెద్దపెద్ద మురికిగుంటలు ఏర్పడి దోమలకు నిల యాలుగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు.మార్చి ఒకటి నుండి పది వరకు సిపిఎం ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అనేక ప్రాంతాలు పరిశీలించి ప్రజల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. నల్గొండ పట్టణంలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి జరగ కుండా అసంబద్ధంగా ప్రజాప్రతినిధుల ఇష్టానుసారంగా పనులు జరుపుతూ ప్రజాధనం దుర్వినియోగం అవు తున్నట్టు కనిపించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, పాక లింగయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణ, సలివోజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సర్దార్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-2 రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించిన సాయి కృష్ణారెడ్డిని అభినందించిన కలెక్టర్

**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాలలో మోత్కూరు పట్టణానికి చెందిన గుర్రం సాయి కృష్ణ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సాయి కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయి కృష్ణారెడ్డికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్నప్పటికీ ఉన్నత స్థాయికి వెళ్లాలని గ్రూప్ 2 పరీక్ష వ్రాసి రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఏవో జగన్ ప్రసాద్ వివిధ శాఖ అధికారులు పాల్గొని సాయి కృష్ణ రెడ్డిని అభినందించారు. సాయి కృష్ణారెడ్డి గ్రూప్ 2 విజయంతో మోత్కూరు మున్సిపాలిటీ గర్వపడుతుందని యువత సాయి కృష్ణారెడ్డిని ఆదర్శం తీసుకొని ముందుకు సాగితే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.


# బడుగులకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షం

**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీలుగా ఏక గ్రీవంగా ఎన్నికైన అద్దంకి దయాకర్, విజయశాంతి , శంకర్ నాయక్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సముచిత స్థానం అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు హర్షం వ్యక్తం చేశారు..గురువారం నాడు విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నమ్ముకొని 3 దశాబ్దాలుగా పైగా శంకర్ నాయక్‌కు తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు పని చేయాడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్ లకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ అధిష్టానం సముచితమైన స్థానం కల్పిస్తుందని నమ్మకం ఏర్పడిందన్నారు.



# ఘనంగా నిడ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం పుట్టినరోజు వేడుకలు

**మోటకొండూరు,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** నీడ్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి పుట్టినరోజు వేడుకలు మోటకొండూరు,ఆత్మకూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని రైతు సమన్వయ



సమితి జిల్లా అధ్యక్షులు కోరే భిక్షపతి,గ్రామ శాఖ బి అర్ ఎస్ అధ్యక్షులు కోరే వెంకన్న, కోరే బీరప్ప,మచ్చ సిద్ధి రాజు వారికి పుట్టిరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీశైలం నీ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# సిపిఎం చేపట్టనున్న పోరుబాటను జయప్రదం చేయాలి

**వలిగొండ, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** నేటి నుండి ఈ నెల 28 వరకు మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరు బాటను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాల్ రాజ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక సమస్యలు పేరుకుపోయాయని, పేదలకు త్రాగు నీరు, ఆసరా ఫెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, గ్రామాలలో



మురుగు కాల్వల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం అన్నిటిని పరిష్కరించాలని నిర్వహించే పోరు బాటను విజయ వంతం చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 29న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశం కందడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, పైళ్ల గణపతి రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్,వాకిటి వెంకట్ రెడ్డి, మొగిలిపాక గోపాల్,కలుకూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, భూమి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ, మార్చి 13 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు మాల్ లో నిర్వహించగా అట్టి కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తేలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో బాదేపల్లి నిరంజన్,పడకంటి రాజు,అంకం శ్రీను,గ్యార పోషయ్య, దుర్గయ్య,జిట్ట జగన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,కట్కూరి నారయ్య,క్రిష్ణ, రామకృష్ణ,రవి, జంగయ్య, జైపాల్ నాయక్,సునిల్,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# డబల్ బెడ్ రూమ్ కేటాయింపులో అపోహలు వద్దు..

**గతంలో అలాట్మెంట్ అయిన వారికే డబల్ బెడ్ రూం ఇండ్లు.**

**ప్రస్తుతం అవి నివాసయోగ్యానికి పనికిరావు.**

**అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు కేటాయింపు.%శీని**

**ప్రతిపక్షాలు లబ్ధిదారులను రెచ్చగొడుతున్నాయి.**

**వారి మాటలు వింటే నష్టపోతారు.**

**డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో చందాలు వసూలు చేస్తున్నారు.**

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి.**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య): నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ లో ఇండ్ల కేటాయింపులో లబ్ధిదారులు ఎలాంటి అపోహాలకు గురికావద్దని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూములు కట్టించి ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి ఎన్నికల ముందు డ్రా తీసి ఇండ్లు కేటాయించిందని అన్నారు. ముందు చూపు లేకుండా డబల్ బెడ్ రూమ్ ల ఇండ్లను నిర్మించిందని విమర్శించారు. ప్రస్తుతం డబల్ బెడ్ రూంలు నివాసానికి పనికిరాని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో ఇండ్లకు డోర్లు లేవని, కిటికీలు పలిగిపోయాయని, విద్యుత్, నీటి సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం లేదన్నారు. 20 సంవత్సరాల క్రితం నిర్మించినట్లుగా బూత్ బంగ్లాల ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షాల మాటలు విని లబ్ధిదారులు ఆ ఇందలోకి వెళ్తే ఇబ్బందులకు గురవుతారని వివరించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి ఇండ్లను సందర్శించి చేపట్టాల్సిన సౌకర్యాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

ఎస్ డిఎఫ్, మున్సిపల్ నిధులు, డీఎంఎఫ్ నిధులను కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని సౌకర్యాలు కల్పించి గతంలో అలాట్మెంట్ చేసిన లబ్ధిదారులకే కేటాయించడం జరుగుతుందని



స్పష్టం చేశారు. ప్రతిపక్షాలకు పని లేక లబ్ధిదారులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. డబల్ బెడ్ రూమ్ల పేరిట కొందరు చందాలు వసూలు చేస్తున్నారంటూ తమ దృష్టికి వచ్చిందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ లో ఇండ్ల పేరిట చందాలు వసూలు చేస్తే పోలీస్ , తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ నమూనా ఇంటిపై కూడా బిజెపి నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి పనులపై ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నాయని విమర్శించారు.

ఇవి కాకుండా ఏమైనా కొత్తవి ఉంటే చూసుకోవాలని ఎద్దేవ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని సౌకర్యాలు కల్పించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

త్వరలోనే లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాత వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ

నల్గొండ పట్టణంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.

పట్టణంలో 550 కి పైగా డబల్ బెడ్ రూములు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో డ్రాలో వచ్చిన వారికే ఇండ్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ప్రస్తుతం అందులో ఎలాంటి సౌకర్యాలు లేవని, నివాసాయోగ్యంగా లేవని పేర్కొన్నారు. ఇటీవలనే ఆ ఇండ్లను పరిశీలించడం జరిగిందని, అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాత గతంలో కేటాయించిన లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి ప్రతిపక్షాలు లబ్ధిదారులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు.

ఇండ్లకు తాళాలు వేస్తే వాటిలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాత లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపాలిటీలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నల్గొండ నుంచి ముషంపల్లి రోడ్డుకు రూ.100 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో 18 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా రూ.125 కోట్లతో నూతనంగా వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. వీటితో పాటు ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు.

ఇప్పటికైనా ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు.

ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రి యాదయ్య, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, గురిజ వెంకన్న, చింతపల్లి గోపాల్, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

దేవరకొండ, మార్చి 13 (వార్త వేదిక సూర్య): కుమ్మరి శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము గార్ల ఆధ్వర్యంలో గురువారం కొండమల్లేపల్లి చౌరస్తాలో ప్రముఖ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్ల కుమ్మరి కులంలో ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో గోపవరం అనే గ్రామంలో కేసన శెట్టి కుటుంబంలో జన్మించిందని అన్నారు. తల్లి చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రీ కేసన సంరక్షణలో ఆమె పెరిగింది అన్నారు. తండ్రి శివ భక్తుడు కావడంతో ఆమె చిన్నతనం నుండి దైవానుగ్రహంతో ముందుకెళ్లిందని ,తనకు శాస్త్రీయ విద్యతో కాకుండా భగవద్దత్తమైన వర ప్రసాదం వల్లనే కవిత్వంలో రాణించిందన్నారు. సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులో సరళమైన భాషలో రాసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అప్పటినుండి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. మొల్లమాంబ 1440- నుండి 1530 కాలంలో 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవిగా ప్రాచుర్యం పొందిందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తన కవిత్వాన్ని



చూపిందన్నారు .మొల్ల ఏ విధమైన సంప్రదాయ విద్యను నేరవకుండా దైవాంశ అనుగ్రహంతో రామాయణాన్ని తెలుగులో రాసిందని,అట్టి రామాయణం ఆరుకాండములలో ఎనిమిది వందల డెబ్బై పద్యాలతో రచింపబడిందన్నారు. తాను రచించిన రామాయణాన్ని ఆ కాలంలో కవుల లాగా మణులకు, మాణిక్యాలకు, కీర్తి ప్రతిష్ఠలకు అమ్ముకోలేదని సాక్షాత్తు శ్రీరామచంద్రుడికి అంకితం చేసిందన్నారు. ఆ రోజుల్లో వీర వనితగా అగ్రవర్ణాల చేతిలో అణిగిపోతున్న ,వివక్షకు గురవుతున్న వెనకబడిన జాతుల పక్షాన నిలబడి వారిని చైతన్యం చేసింది అని అన్నారు. అలాంటి గొప్ప కవి మా కుమ్మరి కులంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆ రోజుల్లోనే సనాతన ధర్మాన్ని ఎంతగానో ప్రచారం చేసిందన్నారు. కవి రత్న బిరుదు కూడా ఆమెకు లభించిందన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా ఆమె పేరున ఫోటోతో విడుదల చేయడం అభినందనీయమన్నారు. భావితరాలకు కవయిత్రి మొల్లమాంబ గారి చరిత్రను తీసుకెళ్తామని అన్నారు. అందరూ ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. మహిళలపై వివక్ష చూపుతున్న ఆ రోజులలో ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని గుర్తింపు పొందిన వీరవనితను ప్రస్తుత మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానంతరం పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మాదుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి యాదగిరి, తోటపల్లి కలమ్మ, బొడ్డుపల్లి ధనమ్మ, తోటపల్లి శ్రీను ,బొడ్డుపల్లి రమేష్ గణపురం రాంబాబు, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల జంగయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి నిరంజన్, గణేష్ ,బొడ్డుపల్లి నరేష్, నాగేష్ ,వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటూ శాంతియుతంగా రిలే దీక్షలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు



**- నల్ల శ్రీకాంత్ జాంభవ్**

దేవరకొండ మార్చి 13(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం లోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే దీక్ష నిర్వహించడం జరిగింది, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఉన్న, చదువుకుంటూ రిలే దీక్షలో పాల్గొన్న, విద్యార్థి సంఘం నాయకుడు, ఎం ఎస్ ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదని .అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు.ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1 గ్రూప్ -2 గ్రూప్ -3 , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు.మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే , ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని అన్నారు.ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు , నియంతృత్వ విధానాలు అమలు చేయడమేనా అని ప్రశ్నించారు..? ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షులు, రోహిత్, సంతోష్, చక్రి, నల్ల శివకుమార్, సందీప్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025

**క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి.**

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమం.**

**ముఖ్యతిదిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

నల్లగొండ జిల్లా బ్యూరో.. ..(వార్త వేదిక సూర్య) క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్తో కలిసి ప్రారంభించి, జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఫ్లాగ్ ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలల సందర్శనకు వెళ్ళినప్పుడు బందోబస్తుగా వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పోలీస్ అంటేనే ఒత్తిడి తో కూడుకున్న ఉద్యోగం అని అన్నారు.పోలీస్ శాఖ లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శారీరక స్ఫూర్తితో పాటు మానసికంగా అలర్ట్ కావాలని అందుకోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల ద్వారా సమతుల్యమైన శారీరక మానసిక అభివృద్ధి పొందుతుందని అన్నారు. పోలీస్ శాఖ కు టీమ్ స్పిరిట్ చాలా ముఖ్యమన్నారు. నిత్యం విధినిర్వహణలో ఒత్తిడిలో ఉండే పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా మంచి మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. తమకు అవసరమైన విషయాలను కూడా పోలీస్ శాఖ లోని ముఖ్యమైన విభాగాల నుంచి సమాచారం తెప్పించుకుని దానికి అనుగుణంగా ప్రణాళికతో పనిచేస్తామన్నారు. క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.




జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులకు మరియు సిబ్బందికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఇవి నిత్యజీవితంలో భాగంగా చేసుకొంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం కలిగి ఉంటుందని ఇవి ముఖ్యంగా పోలీసు శాఖలో వివిధ డ్యూటీలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్ట్స్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు వస్తాయని వాటిని తట్టుకునేందుకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు ఓటమిని అంగీకరించి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జీవితాంతం ఇదే




ఫిట్నెస్ను కొనసాగించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యం కోసమే గేమ్స్ తో పాటు పరేడ్,జిమ్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ లైఫ్ స్టైల్ గా ఉండాలని ఏంచుకోవాలని అన్నారు. ఈ పోటీలలో నల్లగొండ,మిర్యాలగూడ,దేవరకొండ డివిజన్ల తోపాటు నల్లగొండ ఏ.ఆర్ విభాగం జట్లు కూడా ప్రాతినిధ్యం వహించాయి. సుమారు 300 మంది అధికారులు సిబ్బంది ఈ పోటీలలో పాల్గొనున్నారు. క్రీడలు మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, షాట్ పుట్ తదితర క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తున్నాన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పి మౌనిక ఐపీఎస్,ఎస్బి డీఎస్పీ రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు,ఆర్.లు,యస్. ఐలు, ఆర్.యస్.ఐలు,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పోలీసు క్రీడా కారులు పాల్గొన్నారు.



# ఘనంగా జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**పాల్గొన్న దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

దేవరకొండ, మార్చి 13 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో ఘనంగా జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .మరుగునపడిన తెలంగాణ సంస్కృతిని విశ్వ వ్యాప్తం చేసి జాగృతితో జన చైతన్య కెరటమై ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమ జ్వాల అని అన్నారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలి అని అన్నారు.అనంతరం మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి,జనిబాబా,ఇలియాస్ పటేల్, హరితసేన దేవరకొండ మండల,పట్టణ అధ్యక్షులు మైనంపల్లి ప్రవీణ్, %వాన%.జామిర్ బాబా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాబా, గందురి లక్ష్మణ్,పగిడిమర్రి సతీష్,పులిజాల జానీ, గుండాల వెంకట్, కోర్ర రాజేష్, జర్పుల సీతారాం,ఉమ్మయ్య, శివ, శ్రీను పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి**



నకిరేకల్ , మార్చి 13 (వార్త వేదిక సూర్య): హోలీ పండుగను పురస్కరించుకుని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హోలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# ప్రముఖ రచయిత్రి శ్రీ శ్రీ కుమ్మరి మొల్లమాంబ 560వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ మార్చి 13 (వార్త వేదిక సూర్య): మిర్యాలగూడ పట్టణం లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మెల్లమాంభ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేసి మూల మాలతో వారికి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి శ్రీ మొల్లమాంబ గారు... ఆమె రచించిన మొల్ల రామాయణం ఆరోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది ఆమె మంచి కీర్తి గడించింది. మొల్ల తన జీవితాంతం రచించిన కవితలు తెలుగు మాట్లాడే చోట, దేశవ్యాప్తంగా పాడబడతాయి. వారి సరళత మరియు



తీవ్రమైన ఆధ్యాత్మిక ఉత్సాహం గత ఐదు వందల సంవత్సరాలుగా వాటిని ప్రజాదరణ పొందేలా చేశాయని అన్నారు. వారి జీవన విధానం ఎంతో మందికి ఆదర్శం అని వారి కీర్తిని రానున్న తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..


# హోలీ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్



దేవరకొండ మార్చి 13(వార్త వేదిక సూర్య): పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక అయిన హోలీ పండుగను పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రజాసేవకు నిత్యం అంకితమై ఉన్న నాకు, మీ అందరి మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ అందించాలని కోరుకుంటూ, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు! తెలిపారు

# సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**తుంగతుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన టిఆర్ఎస్ బిఆర్ఎస్ శ్రేణులు.**



నల్లగొండ జిల్లా బ్యూరో, వార్త వేదిక సూర్య: సూర్యాపేట శాసన సభ్యులు. మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండావిధించిన అక్రమ సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గురువారం సాయంత్రం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ శాసన సభలో మాట్లాడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ విధించాడాన్ని బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. గుండాగానీ దుర్గయ్య గాజుల యాదగిరి. గోపగాని శ్రీను అంగోతు నరేష్. గుగులోతు విరోజీ. కొండగడుపుల వెంకటేష్. బొజ్జ సాయి కిరణ్. మల్లేష్. మల్లిఖార్జున్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కలిసి జయశ్రీ గార్డెన్ లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ డా,ఎం.సుమ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. సుమ మాట్లాడుతూ... విద్యార్థులు తమలోని జ్ఞానాన్ని వెలికి తీస్తూ.. లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ..ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆట పాటలతో అలరించడం జరిగింది.

## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంకు సన్మానం

**- సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను హైదరాబాద్ మగ్దూం భవన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం సిపిఐ కార్యదర్శి పల్లె



శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం ను శాలువాతో సన్మానించారు. అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.

## ఘనంగా మొల్ల మాంబ 585వ జయంతి

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు కృష్ణ ఆధ్వర్యంలో, తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మరి కుల ముద్దుబిడ్డ మొల్లమాంబ 585 వ జయంతి



కార్యక్రమం ను ఘనముగా నిర్వహించడం జరిగింది. ముందుగా అధ్యక్షులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుల మాట్లాడుతూ.. మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి, వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహాకవి అని కొనియాడారు. వారి జన్మదినము ను జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు నరసింహ, వూషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్ కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు

**- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆయన కోరారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతను చాటిచెబుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రమాదకర రంగుల బదులు నేచురల్ కలర్స్‌తో హెూలీ వేడుకలు జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల మండలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సి పాలిటీలోని మణికంఠ కాలనీ, లింగోజిగూడెం, మరియు అంకిరెడ్డి గూడెం, పంతంగి, ఆరెగూడెం, కుంట్ల గూడెం, నేలపట్ల గ్రామాలలో 100 K V A, 10 ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా ఏర్పాటు చేసిన ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క తో మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ ఇతర సమస్యల పరిష్కారం చూపడం జరుగుతుందని వారు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది, మండలంలోని కాట్రేవు, ధర్మాజీగూడెం, మసీదు గూడెం, లింగోటం, గుండ్లబావి గ్రామాలలో



కూడా బిగించడం జరుగుతుందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు, ముందస్తుగా వేసవికాలం దృష్ట్యా రైతులు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , మాజీ సింగిల్విండో చైర్మన్ వెల్గా రాజశేఖర్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ విద్యుత్ శాఖ డి ఈ మల్లికార్జున్ గారు, ఏడిఈ పద్మ , ఏఈ.,సతీష్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య గుండు మల్లయ్య గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, రామలయ గుడిఛైర్మన్ మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మాజీ సర్పంచ్లుజాల మల్లేష్ ఉదరి నరసింహ, ముద్దం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోషిక నరసింహ, గోషికా రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి,, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం,చెరుకు లింగస్వామి గౌడ్ ,తూర్పునూరి రవి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనందు, బాత రాజు యాదయ్య , వెల్గ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సేవ చేయడం అదృష్టం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్**

**చౌటుప్పల్, మార్చి 13 (వార్తా వేదిక సూర్య):** వృద్ధులకు స్వచ్ఛందంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో గల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంచార వైద్య వాహనంతో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వృద్ధుల కోసం తమ సంచార వాహనంతో సుమారు 120 వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు, మందులు అందజేసినట్లు వివరించారు. ఇది గ్రామీణ నిరుపేద వృద్ధులకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. తమ శాఖ




ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ, డాక్టర్ వై.అనిల్ రెడ్డి రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఈసీజీ తీసి, మందులు ఉచితంగా అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ చైర్మన్ డివి సురేష్ కుమార్, ట్రస్టీ ఆర్. స్వర్ణలత, అడ్వైజర్ ఎస్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా జిల్లా వైస్ చైర్మన్ దిడ్డీ బాలాజీ, డైరెక్టర్లు పి శ్రీనివాస్ రెడ్డి, కె ప్రభాకర్ రెడ్డి , జంపాల అంజయ్య,ఎస్ ఎన్ చారి, వృద్ధాశ్రమ మేనేజర్ ఐ పద్మ, సిస్టర్ వెంకమ్మ, లావణ్య, స్వచ్ఛంద సేవకులు ఎస్పి ఉపేందర్, స్పందన, రేణుక, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడెం గురువారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవం మరియు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానమంత్రిగా జి. సాయి చరణ్, ముఖ్యమంత్రిగా పి.విక్రమ్,ఉప ముఖ్యమంత్రిగా పి.భరత్ చంద్ర, విద్యా శాఖ మంత్రిగా కే.సహస్ర, కలెక్టర్ గా జీ. విజ్ఞశ్రీ, డీఈవో గా జి.దయాకర్, సీఈవో గా ఎస్.సాయిచరణ్, ఎంపీడీవో గా ఎం.రిషిత, ఎమ్మార్వో గా ఏ.హర్షిత, ఎంఈఓ గా బి.అద్విత, ఏపీపీసి చైర్మన్ గా ఎం.కీర్తన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎం.మైథిలి, సర్పంచ్ గా జి.శివ సాయి, ఎంపీపీగా జి.మోక్షజ్ఞ ఉపాధ్యాయులుగా ఎస్.సోను, కే.హేమశ్రీ, పి.రోహిత్,బి. మనస్విని, ఏ. తనుశ్రీ, టి. ప్రణవి, జి. పూజిత, ఆర్.చరణ్, ఎన్ .సాత్విక్,సిహెచ్. జై , ప్రీతి సాకేత్, ఎన్ సాత్విక్ గౌడ్, టీ.సుశాంత్ మొదలైన వారు పాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ గురువా రావు హాజరై విద్యార్థులు అందరూ కష్టపడి చక్కగా చదువుకోవాలని సూచించారు.



మండలంలో అలాగే జిల్లాలో కూడా పాఠశాలను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచనలు ఇచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు బత్తుల దశరథ మాట్లాడుతూ గతంలో



పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని తెలిపి ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధి కొరకు ఏం చేయాలని ఎలా చేస్తే బాగుంటుందని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. కవిత, ఉపాధ్యాయులు ఎం.లింగస్వామి, పార్వతి, భాగ్యరేఖ ,భాగ్యలక్ష్మి, స్వాతి, చందన, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ వినతి

**చౌటుప్పల్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల మున్సిపాలిటీలోని 17 మరియు 18 వ వార్డుల్లో ఏర్పడ్డ నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది.

కాలనీలో వారం రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, దీనివల్ల నీరు సరిపోవటం లేదని, టాంకర్లను పెంచి మరింత నీటి సరఫరా చేయాలని విన్నవించగా, మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు యాదయ్య చారి, పబ్బు రవీందర్ గౌడ్ ,కొండే నరసింహ, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్ రెడ్డి, చీరిక దామోదర్ రెడ్డి, పబ్బు వినోద్ గౌడ్, సప్పిడి హరీష్ రెడ్డి, కరెంటోతు సోను నాయక్, నర్సం శెట్టి రామకృష్ణ, సుభాష్, కొల్లి రామారావు, కృష్ణ, సప్పిడి వజ్రమ్మ, కురుమిద్దె నవ్య, మాధవుని వజ్రమ్మ, సబితా, జ్యోతి సరిత తదితరాల కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.



## పల్లె దవాఖానలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**దాసరి పాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**బొమ్మలరామారం,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వము పల్లె దావకానాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు

ఈ రోజున బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన సమస్యల పరిష్కారం పరిష్కారం చేయాలని నిరసన చేయడం జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోతున్న ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పల్లె దావఖానాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన పల్లె దావకానాలలో సమస్యలు అనేకంగా ఉన్నాయని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని హాస్పటల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం పోస్టులుఖాళీగా ఉండటం వల్ల పేద మధ్యతరతి ప్రజలకు హాస్పటల్లో వైద్య సేవలు చేయించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని మందులు కూడా లేవని పేరుకే పల్లె దావఖానాలను పెట్టేసి ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఉన్నాయని ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన పెద్ద హాస్పిటల్‌కి వెళ్ళాలి అనే పద్ధతిలో డాక్టర్లు చెప్పడం జరుగుతుందని ఇక్కడ ఎలాంటి పరికరాలు లేవని చెప్పడంతో గ్రామానికి మండల కేంద్రం డివిజన్ జిల్లా కేంద్రము కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని



వెంటనే ప్రభుత్వాలు పల్లె దవాఖాన సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్ కేటాయించి అన్ని రకాల సదుపాయాలు కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం మండల కమిటీ సభ్యులు ప్యారారం వెంకటేశం నాయకులు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## జనసేనా జయకేతనం నేడు చలో పిఠాపురం

**జనసేనా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ సాగర్**

**హైదరాబాద్,మార్చి 13 (వార్త వేదిక సూర్య):** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ దేశ చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ అన్నారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల, ఢీల్లి నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని సాగర్ తెలిపారు. తెలంగాణలోని అనేక ప్రాంతాలు నుంచి వచ్చే జన సైనికులు, వీర మహిళలు క్షేమంగా వచ్చి సభ పూర్తి అయిన తర్వాత క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆయన సూచించారు. సభా ప్రాంగణంలో తమకు ఏర్పాటు చేసిన ప్రాంతంలో క్రమశిక్షణతో మెలిగాలని సూచించారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని... పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు.

## అన్ని ఎమోషన్స్ ఉన్న కంప్లీట్ ప్యాకేజ్

# "దిల్ రూబా": హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది.



"దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా రిలీజ్ క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - "దిల్ రూబా" సినిమా గురించి వీలైనంతగా మిమ్మల్ని కలిసి చెబుతూ వస్తున్నాం. ఈ రోజు ప్రీమియర్స్ పడుతున్నాయి. సినిమా స్క్రీన్స్ మీదకు వచ్చే ముందు మరోసారి మా సినిమా గురించి మాట్లాడాలని మీ ముందుకు వచ్చాం. "దిల్ రూబా" సినిమా ఫస్ట్ 30 మినిట్స్ సరదగా వెళ్తూ ఆ ముప్పై నిమిషాల తర్వాత కథలోకి తీసుకెళ్తుంది. ఈ కథలో ప్రేమ ఒక్కటే కాదు స్నేహం, ఫాదర్ సన్, ఫాదర్ డాటర్ రిలేషన్..ఇలా అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఎక్స్ లవర్ మళ్లీ ఆ ప్రేమికుడి జీవితంలోకి వచ్చి అతని ప్రెజెంట్ లవ్ ను కలిపే ప్రయత్నం చేయడం అనేది "దిల్ రూబా"లో కొత్తగా ఉంటుంది. మాజీ ప్రేయసి, ప్రేమికుడు అంటే శత్రువులా చూడాల్సిన పనిలేదు. వారితోనూ స్నేహాన్ని కొనసాగించవచ్చు అనే ఫీల్ గుడ్ ఎలిమెంట్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. మీరు మీ ఫ్యామిలీతో వచ్చి హాయిగా ఈ సినిమా చూడొచ్చు. ఎలాంటి ఇబ్బందికర డైలాగ్స్, సన్నివేశాలు ఉండవు.

ఈ మూవీలో నటించిన తర్వాత నటుడిగా ఇంకాస్త పరిణితి సాధించా అనిపించింది. ఫైట్స్ విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నాను. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే లెంగ్తీ ఫైట్ సీక్వెన్స్ కోసం చాలా కష్టపడ్డాను. మంగళూరులో హాట్ సమ్మర్‌లో ఆ సీక్వెన్స్ ఎనిమిది రోజుల పాటు చేశాం. ఆ ఫైట్ మీకు బాగా నచ్చుతుంది. దిల్ రూబా థియేటర్స్ లో చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తారని వేచి చూస్తున్నాం. అన్నారు.

## 'భద్రకాళి' నుంచి పవర్ ఫుల్ టీజర్

హీరోగా, నిర్మాతగా, లిరిసిస్ట్‌గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా, ఎడిటర్‌గా ఇలా అన్ని రకాలుగా సత్తా చాటుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన ప్రస్తుతం తన కెరీర్‌లో ప్రతిష్టాత్మకమైన 25వ చిత్రం 'భద్రకాళి'తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని



సమర్పణలో అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా భద్రకాళి సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. 'పిల్లి కూడా ఒక రోజు పులి అవును.. అబద్దం, అహంకారం అంతం అవును'.. అంటూ ప్రారంభమైన ఈ టీజర్‌లో విజయ్ ఆంటోని అసలు ఏ పాత్రను పోషిస్తున్నాడో అర్థం కాకుండా ఉంది. ఒకసారి ఫ్యామిలీ మెన్‌లా కనిపిస్తున్నారు.. మరోసారి గ్యాంగ్ స్టర్‌లా అనిపిస్తున్నారు.. ఇంకో సందర్భంలో ఉన్నతాధికారిలా కనిపిస్తున్నారు.. అసలు ఈ కిట్టు ఎవరు? అనే ఆసక్తిని రేకెత్తించేలా భద్రకాళి టీజర్‌ను కట్ చేశారు. 190 కోట్ల కుంభకోణం చుట్టూ కథ తిరిగేలా ఉంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ చివర్లో వచ్చిన డైలాగ్‌తో టీజర్ మీద మరింత ఆసక్తిని పెంచేసినట్టు అయింది. విజయ్ ఆంటోని ఈ చిత్రంలో ఇది వరకు ఎన్నడూ కనిపించినంత స్టైలిష్‌గా, యాక్షన్ హీరోగా కనిపిస్తున్నారు. ఈ సినిమాకు విజయ్ ఆంటోని సంగీతాన్ని కూడా అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ షెల్లీ కాలిస్ట్ విజువల్స్ ఈ టీజర్‌లో అద్భుతంగా అనిపిస్తున్నాయి. విజయ్ ఆంటోనీ ఆర్ఆర్, రేమండ్ డెరిక్ క్రాస్టా ఎడిటింగ్, రాజశేఖర్ కంపోజ్ చేసిన ఫైట్స్ ఈ టీజర్‌లో హైలెట్ అవుతున్నాయి.



## ట్రెండ్ సెట్ చేసిన మహేష్

రిలీజ్‌కు ముందు హిట్ కొడుతున్నామని సవాల్ విసరడం అంత సులభం కాదు. కంటెంట్ పై ఎంతో నమ్మకం ఉంటే తప్ప సాధ్యం కానిది. అయితే ఈ మధ్య కాలంలో అలాంటి సవాళ్లు ఎక్కువ అవుతు న్నాయి. వాళ్ల నమ్మకం కూడా అంతే బలంగా నిలబడుతుంది. ఇటీవలే నేచురల్ స్టార్ నాని కోర్టు సినిమా నచ్చక పోతే తాను నటిస్తోన్న -హిట్-3 చిత్రాన్ని చూడొద్దని పబ్లిక్ గానే చెప్పాడు. ఆ విషయంలో నాని ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాకు మంచి రివ్యూలు వచ్చాయి. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. దీంతో ప్రీమియర్ల జోరు ఊపందుకుంది. అలాగే కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన దిల్ రూబ కూడా ఇదే రోజున రిలీజ్ అయింది. ఈ సినిమా కంటెంట్ విషయంలో డైరెక్టర్ కాన్ఫిడెన్స్ మాటల్లోనే కనిపిస్తుంది. సినిమాలో హీరో ఫైట్స్ నచ్చకపోతే సినిమా రిలీజ్ అయిన మధ్నాహ్నం ఇంటికొచ్చి మరీ తన్నమని సవాల్ విసిరాడు. మరేం జరుగుతుందన్నది చూడాలి. అలాగే మార్చి 28న నితిన్ హీరోగా నటించిన రాబిన్ హుడ్ రిలీజ్ అవుతుంది. రాబిన్ హుడ్ లో పాత్రలు గుర్తుండకపోతే గనుక పేరు మార్చుకుం టానని నటకిరీటీ రాజేంద్ర ప్రసాద్ కూడా సవాల్ విసి రారు. నితిన్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది.


ఈ నేపథ్యంలో విజయంపై అతడు కూడా ధీమాగానే ఉన్నాడు. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఇంత వరకూ ఇతడికి వైఫల్యం ఎదురు కాలేదు. ఈ నేపథ్యంలో సక్సెస్ కొడుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. అలాగే పాగల్ సినిమా సమయంలో విశ్వక్ సేన్ కూడా ఇలాగే సవాల్ విసిరాడు. కానీ సినిమా సరిగ్గా ఆడలేదు.మ్యాడ్ స్క్వేర్ కూడా మార్చి 28న రిలీజ్ అవుతుంది.మ్యాడ్ భారీ విజయం సాధించిన నేపథ్యంలో స్క్వేర్ పై కూడా మంచి అంచనాలున్నాయి.

ఈ సినిమా చూసి ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకోకపోతే టికెట్ డబ్బులు రిటర్న్ ఇస్తానని నిర్మాత నాగవంశీ సవాల్ విసిరారు. లాజిక్కులు వెతకకుండా ప్రేక్షకులు రెండున్న ర గంటలు ఎంజాయ్ చేసే చిత్రమిదని ధీమా వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

## అందుకే అలాంటి సీన్లు తగ్గించా...?

బెబో కరీనాకపూర్ ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టింది. ఇండస్ట్రీలో హాట్ హీరోయిన్‌గా ఇమేజ్ తెచ్చుకున్న ఈమె. సడెన్‌గా ఓ నిర్ణయాన్ని తీసుకుంది. శృంగార సన్నివేశాల్లో నటించడం మానేసింది. ఒక కథను ముందుకు తీసుకువెళ్ళేందుకు కేవలం శృంగారం మాత్రమే ముఖ్యం కాదని.. అలాగని అలాంటి సన్నివేశాల్లో నటించడం ఇష్టం లేదని కాదని అన్నారు. అలాంటి ఓ సన్నివేశాల్ని చూపించాలంటే కథలో ఓభాగమై ఉండాలని అన్నారు. కథ డిమాండ్ చేసింది కదా అని ఎంతో కష్టపడి నటించిన తరువాత మన సొసైటీలో దాన్ని వేరే విధంగా అర్థం చేసుకుంటారు. వేరే దేశాల్లో ఉన్నట్లు మన భారతీయులు ఉండరని కరీనా చెప్పుకొచ్చింది. కొన్ని దేశాల్లో అన్నీ కూడా చాలా ఓపెన్‌గానే తెరపైన చూపిస్తారు. ఫిదా, ఓంకార్, కుర్బాన్ లాంటి సినిమాల్లో రెచ్చిపోయి నటించింది కరీనా. ఒకానొక సమయంలో ఆమెకు మంచి హాట్ హీరోయిన్ అనే పేరు కూడా వచ్చింది. ఆ తరువాత అలాంటి సన్నివేశాలకు నో చెప్పింది బెబో.





## 'ఛాంపియన్' నుంచి రోషన్ బర్త్ డే గ్లింప్స్

యంగ్ హీరో రోషన్, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతంతో కలిసి పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'మూవీ చేస్తున్నారు . ఈ చిత్రాన్ని స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. రోషన్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. గ్లింప్స్ రోషన్‌ను స్ట్రాంగ్ విల్ పవర్‌తో వున్న ఇంటెన్స్ ఫుట్‌బాల్ ఆట గాడిగా పరిచయం చేస్తుంది. బ్రిటిష్ వలస పాలనకు వ్యతి రేకంగా ధైర్యంగా నిలబడం ఆకట్టుకుంది. అతని పాత్ర ప్రయాణం మైదానంలో, జీవితంలో నిజమైన ఛాంపియన్‌గా ఎదగడానికి చేసే పోరాటంగా ఉండబోతోంది. గ్లింప్స్‌లో రోషన్ తన పొడవాటి జుట్టు, గడ్డంతో అద్భుతంగా కనిపిం చాడు. అతని స్ట్రాంగ్ ప్రజెన్స్, ఫిజికల్ స్టంట్స్ అడ్వెంచరస్‌గా వున్నాయి. ఛాంపియన్ ధైర్యం, దృఢ సంకల్పంతో నిండిన బ్రెత్ టేకింగ్ యాక్షన్ సన్నివేశాలను అందిస్తుందని సూచిస్తుంది. స్వాతంత్ర్యానికి పూర్వం నాటి ఎసెన్స్ ని ప్రజెంట్ చేస్తూ ఆర్. మాధీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఈ గ్లింప్స్‌కు మరింత ఆకర్షణను పెంచుతుంది. మిక్కీ జె. మేయర్ అందించిన అద్భుతమైన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది.

## పెళ్లి కాని ప్రసాద్ హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్' మార్చి 21న థియేటర్లలోకి రానుంది. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్ , సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. మూవీ థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ప్రసాద్ కి 36 ఏళ్ళు దాటుతాయి. పెళ్లి గురించి మరింత ఆందోళన చెందుతాడు. అతను ఏజ్ బార్ గా భావిస్తున్నప్పటికీ, కాలక్రమేణా ఎక్కువ అనుభవం వస్తుందని



అతని తండ్రి అతనికి భరోసా ఇస్తాడు. అయినప్పటికీ, ఇంకేదైనా ఆలస్యం జరిగితే ఇక అవకాశం వుండదని ప్రసాద్ భయపడతాడు. మరోవైపు, హీరోయిన్ కుటుంబం తనకు మద్దతు ఇవ్వడమే కాకుండా, తన మొత్తం కుటుంబాన్ని పోషించగల వరుడి కోసం వెతుకుతోంది. వీరిని విధి ఒకచోట చేర్చుతుందా? అనేది ట్రైలర్ లో చాలా ఎక్సయిటింగ్ అండ్ హిలేరియస్ గా ప్రజెంట్ చేశారు. పెళ్లి కాని ప్రసాద్ టైటిల్ పాత్రలో సప్తగిరి తన హ్యూమరస్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నాడు. ప్రియాంక శర్మకు మంచి పాత్ర లభించింది. మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ పాత్రలు కామెడీ పోర్షన్ ని మరింత పెంచింది.



## ఆర్.సి.16 లుక్ వైరల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న స్పోర్ట్స్ డ్రామా పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ప్రస్తుతం రామ్ చరణ్ లుక్ కు సంబంధించిన ఫోటో ఒకటి సోషల్ మీడియాలోకి వచ్చింది. ఈ ఫోటోలో చరణ్ వైట్ టీ షర్ట్ పై బ్లాక్ కలర్ స్వెట్ షర్ట్ వేసుకుని, నల్ల కళ్లద్దాలు ధరించి, స్టైల్ గా టోపీ పెట్టుకుని గుబురు కడ్డంతో ఎంతో కూల్ గా కనిపిస్తున్నాడు. చరణ్ లుక్ ను చూసి ఫ్యాన్స్ తెగ సంబరపడిపోతున్నారు. వీటన్నింటి కంటే భిన్నంగా ఫోటోలో ఉన్న చిన్నపిల్లాడిని చరణ్ తన దగ్గరకు తీసుకుని మరీ ఫోటోకు పోజివ్వడం అందరినీ స్పెషల్‌గా ఎట్రాక్ట్ చేస్తుంది.

ఈ ఫోటోలో ఉన్న బాబు మరెవరో కాదు, బిగ్ బాస్ కంటెస్టెంట్ విశ్వ కొడుకే. గత కొన్నాళ్లుగా హైదరాబాద్ లో జరుగుతున్న ఆర్సీ16లో విశ్వ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా విశ్వ తన ఫ్యామిలీని సెట్స్ కు తీసుకెళ్లి ఫ్రీ టైమ్‌లో రామ్ చరణ్ ను కలిసి ఫోటో దిగి ఆ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఫ్యాన్ బాయ్ మూమెంట్ అని పోస్ట్ చేశాడు. ఇక ఆర్సీ16 విషయానికొస్తే ఈ సినిమాలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే చరణ్‌కు మరో రెండు వారాల్లో 40 ఏళ్లు నిండనున్నాయి. మెగా ఫ్యాన్స్ చరణ్ బర్త్ డేకు సంబంధించిన ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. చరణ్ బర్త్ డే సందర్భంగా అతని బ్లాక్ బస్టర్ సినిమా నాయక్ ను 4కె లో రీరిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**